# నినాదం

తెలంగాణ ప్రాంతీయం

నిఖార్సైన జర్నలిజం

గురువారం, తెలంగాణ

2 అక్టోబర్ 2025


## అంకుటిత దీక్ష తో మెడికల్ సీట్ సాధించిన అక్షర

### యాతాకుల మంగమ్మ మనుమరాలుకి సీఎంఆర్ఎం కాలేజీ లో సీట్





**హైదరాబాద్,(నినాదం):** రాంనగర్ నివాసి యాతాకుల కుటుంబానికి చెందిన అక్షర మరో గొప్ప విజయాన్ని సాధించింది. బస్తీ పెద్దలు, బంధువులు, స్నేహితులందరికి ఆనందాన్ని కలిగిస్తూ ఆమె రెండో దశ మెడికల్ కౌన్సెలింగ్‌లో సీఎంఆర్ఎం మెడికల్ కాలేజీలో ఎంబీబీఎస్ సీటు పొందింది. యాతాకుల మంగమ్మ చిన్నకొడుకు అశోక్ –ఉపేంద్రల కుమార్తె. అక్షర,విద్యాభ్యాసంలో చిన్నప్పటి నుంచే ప్రతిభ కనబరుస్తూ, కష్టపడి చదివి మెడికల్ ప్రవేశ పరీక్షలో మెరుగైన ర్యాంక్ సాధించింది. దాని ఫలితంగా వైద్యవిద్యలో అడుగుపెట్టే అవకాశం దక్కించుకుంది. వారి సొంత గ్రామస్థులు ఈ విజయాన్ని సంతోషంగా స్వాగతిస్తూ, "అక్షర కృషి, పట్టుదల, తల్లిదండ్రుల ప్రోత్సాహమే ఈ విజయానికి కారణమని ఆమె చదువులోనే కాకుండా మంచి వైద్యురాలిగా ఎదిగి గ్రామానికి, సమాజానికి సేవ చేయాలి" అని అభిప్రాయప డ్డారు. అక్షర విజయంతో ఆత్మకూర్ గ్రామానికి మరో మెడికల్ సీట్ రావడం గ్రామస్థులకు గర్వకారణంగా మారింది. కుటుంబ సభ్యులు సంతోషం వ్యక్తం చేస్తూ, ఆమె మరింత ఎత్తుకు చేరాలని ఆశాభావం వ్యక్తం చేశారు.

## చెడుపై ఎల్లప్పుడూ మంచే నెగ్గుతుంది : పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ



**శేరిలింగంపల్లి, ప్రతినిధి, (నినాదం) :** దుర్గాదేవి అమ్మవారిని పూజిస్తే, చెడుపై ఎల్లప్పుడూ మంచే నెగ్గుతుందని పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ అన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గ సమస్త ప్రజలకు, కార్పొరేటర్లకు, ప్రజాప్రతినిధులకు, నాయకులకు, కార్యకర్తలకు, పాత్రికేయ మిత్రులకు, శ్రేయభిలాషులకు, అభిమానులకు, ఆత్మీయులకు బుధవారం పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ దసరా పర్వదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ చెడుపై గెలిచే విజయానికి ప్రతీకగా దసరా పర్వదినం జరుపుకుంటారని అన్నారు. ప్రజలందరు సుఖ సంతోషాలతో ఆనందంగా దసరా పండుగను ఘనంగా జరుపుకోవాలన్నారు. అదేవిదంగా పండుగను భక్తి శ్రద్దలతో జరుపుకోవాలని సూచించారు.

## విజయాలను ఓసగే విజయదశమి

### పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ



**శేరిలింగంపల్లి, ప్రతినిధి, (నినాదం) :** దసరా కేవలం ఒక పండుగ కాదని, ప్రతి భారతీయుడి హృదయంలో ధర్మబద్ధమైన జీవితాన్ని నింపే ఒక గొప్ప సంప్రదాయమని, మన ఆత్మలోని చీకటిని తొలగించి, జ్ఞానాన్ని నింపే ఒక మహత్తర ఆధ్యాత్మిక యాత్ర అని, విజయాలను ఓసగే విజయదశమి అనిపిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ అన్నారు. బుధవారం కొండాపూర్ డివిజన్ పరిధిలోని కొత్తగూడలో గల శ్రీ అలమేలు మంగా పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి, శ్రీ భ్రమరాంబిక సమేత శ్రీ మల్లికార్జున స్వామి, శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి, అభయాంజనేయ స్వామి వార్ల దేవస్థాన సముదాయములో శ్రీ దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ పూజ కార్యక్రమంలో పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ ముఖ్యఅతిథిగా పాల్గొని ఈఓ సత్యచంద్రారెడ్డితో కలిసి అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవి శరన్నవరాత్రి వేడుకలను ప్రజలందరూ భక్తి శ్రద్ధలతో నిర్వహించుకోవలని సూచించారు. అమ్మవారి ఆశీస్సులతో శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో, శాంతి సౌభాగ్యలతో జీవించాలని ఆకాక్షించారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, కాలనీ వాసులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## జీవించే హక్కును హరించటం రాజ్యాంగ వ్యతిరేకం

### సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు బాల నరసింహ



**వనపర్తి ప్రతినిధి, అక్టోబర్ 1 (నినాదం)** కేంద్ర హెూం మంత్రి అమిత్ షామావోయిస్టులను మార్చి 2026 లోగా హతమారుస్తామని అనటం రాజ్యాంగ వ్యతిరేకమనిసిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు బాల నరసింహ అన్నారు. బుధవారంవనపర్తి జిల్లా కేంద్రంలోని సిపిఐకార్యాలయంలో జిల్లా కార్యదర్శి విజయరాములు అధ్యక్షతన జిల్లా కౌన్సిల్ సమావేశం జరిగింది. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా బాల నరసింహ హాజరై మాట్లాడారు. రాజ్యాంగంజీవించే హక్కును ప్రతి ఒక్కరికి కల్పించిందని, రాజ్యాంగబద్ధ పదవిలో కొనసాగుతూ అమిత్ షా ఇలాంటి వ్యాఖ్యలు చేయటం నియంత ధోరణికి నిదర్శనమని అన్నారు. కాల్పుల విరమణ చేసి చర్చలు జరపాలని ఎంతోకాలంగా మావోయిస్టులు కోరుతున్నా పెడచెవిన పెట్టటం సరికాదన్నారు. రాజకీయంగా, సిద్ధాంతపరంగాభిన్నభిప్రాయాలు ఉంటాయని, ఆ కారణంగా చంపేస్తారా అని ఆయన ప్రశ్నించారు. మావోయిస్టులను చర్చలకు పిలవాలన్నారు. దేశంలో బిజెపి ప్రజా వ్యతిరేక మతోన్మాద సంపన్న వర్గాల అనుకూల విధానాలను అనుసరిస్తుందని, ప్రతిఘటించి పోరాడేందుకు పార్టీ క్యాడర్లు సిద్ధం కావాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు.

**ఐదు జడ్పిటిసి, 15 ఎంపీటీసీ స్థానాలకు పోటీ**

వనపర్తి జిల్లాలో ఐదు జడ్పిటిసి, 15 ఎంపీటీసీ స్థానాలకు పోటీ చేయాలనిజిల్లా కౌన్సిల్లో నిర్ణయించామని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులుబాల నరసింహ చెప్పారు. అందుకు నాయకులు, కార్యకర్తలు గ్రామాల్లో సిద్ధం కావాలన్నారు. గత అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ కు మద్దతు ఇచ్చి గెలిపించామని, భవిష్యత్తు ఎన్నికల్లో ఇదే రీతిలో కలిసి పనిచేద్దామని ఆనాడు కాంగ్రెస్ నాయకులు మాట ఇచ్చారన్నారు. దానికి కట్టుబడిస్థానిక సంస్థల ఎన్నికల్లో సిపిఐ కి సముచితమైన సీట్లు ఇవ్వాలన్నారు.వచ్చే పార్టీలతో పొత్తు పెట్టుకుని పోటీ చేస్తామని, లేని పక్షంలో తమతోకలిసివచ్చే పార్టీలతో పొత్తు పెట్టుకుని పోటీలో దిగుతామన్నారు. సిపిఐజిల్లా కార్యదర్శి విజయరాములు, కార్యవర్గ సభ్యులు కళావతమ్మ, చంద్రయ్య, జె.రమేష్, శ్రీరామ్, సీఎన్ శెట్టి, గోపాలకృష్ణ, రాబర్ట్, మోష, అబ్రహం,భాస్కర్, దంగు కుర్మయ్య, వంక గోపాల్, శ్రీహరి, కుతుబ్, ఎర్ర కురుమయ్య పాల్గొన్నారు.

## కన్నులపండువగా సద్దుల బతుకమ్మ వేడుకలు



**శేరిలింగంపల్లి, ప్రతినిధి, (నినాదం) :** చందానగర్ డివిజన్ పరిధిలో బుధవారం ఘనంగా సద్దుల బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సద్దుల బతుకమ్మ వేడుకల్లో చందానగర్ డివిజన్ కార్పొరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డి పాల్గొన్నారు. ఆమె మహిళలతో కలిసి ఉల్లాసంగా బతుకమ్మను ఆడి, పాడి పండుగ శోభను మరింత పెంచారు. అనంతరం చందానగర్ డివిజన్ పరిధిలోని శిల్ప ఎన్ క్లేవ్ కాలనీలోని శ్రీశ్రీ లక్ష్మీ గణపతి ఆలయంలో నిర్వహించిన కుంకుమ పూజలో ఆమె మహిళలతో కలిసి పాల్గొన్నారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, మహిళలతో పాటు అమ్మవారి ఆశీస్సులు అందుకున్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతీ సంప్రదాయాలకు, ఆడబిడ్డల ఆత్మగౌరవానికి అద్దం పట్టే పండుగ బతుకమ్మ అని అన్నారు. చందానగర్ డివిజన్ ప్రజలందరికీ ఈ సందర్భంగా సద్దుల బతుకమ్మ శుభాకాంక్షలు తెలియజేశారు.

## లారీ డ్రైవర్ల కష్టాలు రోడ్డు పైన నివాసం

### పండుగ పూట పస్తులతో రోడ్డు మీదే... అక్టోబర్ 05 వరకు పండుగ పబ్బం లేకుండా ఎండడమే

### మల్లారం క్వారీ వద్ద లారీ డ్రైవర్ల దయనీయ పరిస్థితి



మల్హర్, అక్టోబర్ 01 (నినాదం): జయశంకర్ భూపాలపల్లి జిల్లా మల్హర్ మండలం కేంద్రం మల్లారం క్వారీలో ఇసుకలోడింగ్ కోసం పండుగ పూట సైతం తమ కుటుంబాలకు దూరంగా ఉంటూ పస్తులతో రోడ్డు మీదే లారీ డ్రైవర్లు కాలం వెల్లదీస్తున్న దయనీయ పరిస్థితి నెలకొంది.తెలంగాణ రాష్ట్ర ప్రతీకగా నిలిచే దసరా ఉత్సవాల నేపథ్యంలో సైతం తమ లారీలు లోడింగ్ కాకపోవడంతో ఇసుక లోడింగ్ కోసం క్యూ లైన్ లో రోడ్డు మీద తమ లారీలు నిలిపి పడిగాపులతో తమ తమ కుటుంబ సభ్యులతో గడపకుండా తమ లారీలకు కాపలగ ఉంటూ పండగ పబ్బం లేకుండా కుటుంబాలకు దూరంగా ఉంటు పస్తులతో నిద్రాఆహారం లేకుండా కాలం వెల్లదీస్తున్న పరిస్థితి నెలకొంది. పెద్దపల్లి జిల్లా లోని అడవి సోమన్ పల్లి, తాడిచర్ల 01 క్వారీ స్టాక్ పాయింట్ క్లోజ్ కావడంతో మల్లారం క్వారీకి లారీలను మల్లించారు. దీంతో వందలాది లారీలు మల్లారం క్వారీకి క్యూ లైన్ కట్టాయి. అధికారులు సెప్టెంబర్ 30 వరకు లోడింగ్ చేసి దసరా పండుగ నేపథ్యంలో ఇసుక లోడింగ్ ను నిలిపి వేయాలని ఆదేశాలు జారీ చేయగ క్యూలైన్ లో ఉన్న సుమారు 150 లారీల డ్రైవర్లు, క్లీనర్లు రోడ్డు మీదనే కుటుంబాలకు దూరంగా దసరా వేడుకలు లేకుండా దోమలు, ఈగలతో పస్తులుండి వెళ్లదీసే దయనీయ పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా పలువురు లారీ డ్రైవర్లు మాట్లాడుతూ సెప్టెంబర్ 30 నుండి అక్టోబర్ 05 వరకు ఇసుక లారీలు నిలిపి వేయాలనే ఆదేశాలు చేయడంతో తాము ఇంకవారం రోజులపాటు రోడ్డు మీదనే పండుగ పూట పస్తులతో కాలం ఎల్ల దీయడం తప్పుదు అంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కాగా ఇ లాంటి పరిస్థితుల్లో లారీ డ్రైవర్లు కుటుంబానికి దూరంగా ఉండి చేసే విధి నిర్వహణ పై పలు గ్రామాల ప్రజలు చలించిపోతున్నారు. పండుగ పూట తమ పిల్ల పాపలకు దూరంగా ఉండే దుస్థితి ఎవరికి రావద్దు అని చర్చించుకుంటున్నారు.

## మాజీ మంత్రి లక్ష్మారెడ్డి మాతృమూర్తి మృతిపై కేటీఆర్ సంతాపం




కల్వకుర్తి, అక్టోబర్ 01 (నినాదం) : బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ మంత్రి డా. సి. లక్ష్మారెడ్డి మాతృమూర్తి చర్లకోల లక్ష్మమ్మ బుధవారం ఆకస్మికంగా మృతి చెందారు. బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి తీవ్ర విచారం వ్యక్తం చేశారు.ఈ విషాదంతో డా.లక్ష్మారెడ్డి కుటుంబ సభ్యులందరికీ కేటీఆర్ తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. లక్ష్మమ్మ గారి ఆత్మకు శాంతి చేకూరాలని, ఈ కష్ట సమయంలో కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని ప్రసాదించాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు కేటీఆర్ పేర్కొన్నారు.

## అన్ని దానాల కంటే అన్నదానం మిన్న..

### - కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు యెడవల్లి కృష్ణ

### - పలు అన్నదాన కారక్రమాలలో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన యడవల్లి





భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, అక్టోబర్01(నినాదం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం నియోజకవర్గం చుంచుపల్లి మండలం రామాంజనేయ కాలని, లక్ష్మీదేవిపల్లి మండలం కారుకొండ రామవరంలో నవరాత్రులలో భాగంగా కొలువైన ఉన్న అమ్మవారి సాక్షాత్ ఏర్పాట్ చేసిన అమ్మవారిని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఎడవల్లి కృష్ణ దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏడవల్లి మాట్లాడుతూ నవరాత్రులు అందరూ కూడా అమ్మవారిని నియమ నిష్ఠలతో పూజిస్తే అందరికీ కూడా ఆయువు ఆరోగ్యాలు,అష్ట ఐశ్వర్యాలు,పిల్ల పాపలతో సంతోషంగా ఉంటారని అన్ని దానాల కంటే అన్నదానం మిన్న అమ్మవారి సన్నిధిలో అన్నదానం తింటే పుణ్యం లభిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమములో కోరుకొండ రావవరం సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఏనుగుల అర్జున్ రావు, వెంగళ రావు, మలోత్ లక్ష్మణ్, యూత్ నాయకులు తాటి పవన్, కొప్పుల రమేష్, రామాంజనేయ కాలనీ యూత్ నాయకులు శ్రీరాం సాయి కిరణ్, నాగేష్, బండి భాస్కర్, యాకుబ్ ఖాన్, మహేందర్, వేణు, యూత్ నాయకులు మహిళా నాయకురాలు పాల్గొన్నారు.

## శ్రీ మహిషాసుర మర్దిని దేవి అవతారంలో శ్రీ దుర్గా మాత



**చింతపల్లి, అక్టోబర్ 1( నినాదం)** శ్రీ దుర్గా మాత నవరాత్రి ఉత్సవాల సందర్భంగా మండలంలోని వివిధ గ్రామాల్లో ఏర్పాటుచేసిన శ్రీ దుర్గా మాత మండపాల వద్ద బుధవారం శ్రీ దుర్గామాత శ్రీ మహిషాసుర మర్దిని దేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. మండలంలోని వింజమూరు గ్రామ సమీపంలో ఉన్న శ్రీ హరి హర క్షేత్రం ఆలయంలో, మండల కేంద్రంలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన శ్రీ దుర్గా మాత శ్రీ మహిషాసుర మర్దిని దేవి అవతారంలో భక్తులకు దర్శమిచ్చారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేసిన శ్రీ దుర్గా మాత మండపాల వద్ద భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పూజలు ఘనంగా నిర్వహించారు.

## లారీ డ్రైవర్ల కష్టాలు రోడ్డు పైన నివాసం


పండుగ పూట పస్తులతో రోడ్డు మీదే

### అక్టోబర్ 05 వరకు పండుగ పబ్బం లేకుండా ఎండడమే

మల్లారం క్వారీ వద్ద లారీ డ్రైవర్ల దయనీయ పరిస్థితి


మల్హర్, అక్టోబర్ 01 (నినాదం): జయశంకర్ భూపాలపల్లి జిల్లా మల్హర్ మండలం కేంద్రం మల్లారం క్వారీలో ఇసుక లోడింగ్ కోసం పండుగ పూట సైతం తమ కుటుంబాలకు దూరంగా ఉంటూ పస్తులతో రోడ్డు

మీదే లారీ డ్రైవర్లు కాలం వెల్లదీస్తున్న దయనీయ పరిస్థితి నెలకొంది.

తెలంగాణ రాష్ట్ర ప్రతీకగా నిలిచే దసరా ఉత్సవాల నేపథ్యంలో సైతం తమ లారీలు లోడింగ్ కాకపోవడంతో ఇసుక లోడింగ్ కోసం క్యూలైన్ లో రోడ్డు మీద తమ లారీలు నిలిపి పడిగాపులతో తమ తమ కుటుంబ సభ్యులతో గడపకుండా తమ లారీలకు కాపలగ ఉంటూ పండగ పబ్బం లేకుండా కుటుంబాలకు దూరంగా ఉంటు పస్తులతో నిద్రాఆహారం లేకుండా కాలం వెల్లదీస్తున్న పరిస్థితి నెలకొంది. పెద్దపల్లి జిల్లా లోని అడవి సోమన్ పల్లి, తాడిచర్ల 01 క్వారీ స్టాక్ పాయింట్ క్లోజ్ కావడంతో మల్లారం క్వారీకి లారీలను మల్లించారు. దీంతో వందలాది లారీలు మల్లారం క్వారీకి క్యూ లైన్ కట్టాయి. అధికారులు సెప్టెంబర్ 30 వరకు లోడింగ్ చేసి దసరా పండుగ నేపథ్యంలో ఇసుక లోడింగ్ ను నిలిపి వేయాలని ఆదేశాలు జారీ చేయగ క్యూలైన్ లో ఉన్న సుమారు 150 లారీల డ్రైవర్లు, క్లీనర్లు రోడ్డు మీదనే కుటుంబాలకు దూరంగా దసరా వేడుకలు లేకుండా దోమలు, ఈగలతో పస్తులుండి వెళ్లదీసే దయనీయ పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా పలువురు లారీ డ్రైవర్లు మాట్లాడుతూ సెప్టెంబర్ 30 నుండి అక్టోబర్ 05 వరకు ఇసుక లారీలు నిలిపి వేయాలనే ఆదేశాలు చేయడంతో తామూఇంకవారం రోజులపాటు రోడ్డు మీదనే పండుగ పూట పస్తులతో కాలం ఎల్ల దీయడం తప్పుదు అంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కాగా ఇలాంటి పరిస్థితుల్లో లారీ డ్రైవర్లు కుటుంబానికి దూరంగా ఉండి చేసే విధి నిర్వహణ పై పలు గ్రామాల ప్రజలు చలించిపోతున్నారు. పండుగ పూట తమ పిల్ల పాపలకు దూరంగా ఉండే దుస్థితి ఎవరికి రావద్దు అని చర్చించుకుంటున్నారు.

## దసరా సందడి

### జనాలతో కిక్కిరిసిన ఉమ్మడి జిల్లా



సిద్దిపేట (నినాదం) : దసరా సందర్భంగా సిద్దిపేట జిల్లాలో మార్కెట్లు పండుగ శోభను సంతరించుకున్నాయి. మార్కెట్లలో బంతిపూలు, గుమ్మడి కాయలతో పాటు ఇతరసామాగ్రి కొనుగోలు చేస్తున్నారు. అంతేకాకుండాషాపింగ్ మల్స్ సందడిగా మారాయి. ఇక దసరాకుకొత్త వాహనాలు, గృహెూపకరణలు కొనుగోలు చేస్తే.మంచిందని ప్రజలు భావిస్తుంటారు. దీంతో ఈషోరూంలు సైతం కిటకిటలాడుతున్నాయి.

కలిసొచ్చిన జీఎస్టీ తగ్గింపు

కేంద్ర ప్రభుత్వం ఇటీవల జీఎస్టీ స్లాబ్లను తగ్గించినవిషయం తెలిసిందే. దీంతో చాలా వస్తువుల ధరలుతగ్గాయి. కార్లు, బైకులు, ఎలక్ట్రానిక్ వస్తువులు కొనుగోలుకు మొగ్గు చూపుతున్నారు. కార్లు, బైక్ల రేట్లు భారీగా తగ్గడంతో ప్రజలకు కొనుగోలుకు ఆసక్తి చూపుతున్నారు. దాంతో పలు షోరూముల్లో ఇప్పటికే కార్లు బుక్ చేసుకున్నారు. గురువారం విజయదశమి సందర్భంగా కార్లను తీసుకుని ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు.వాహనాల కొనుగోలుపై షో రూం నిర్వాహకులుప్రత్యేక ఆఫర్లు ఇస్తున్నారు. ఇప్పటికే జీఎస్టీతో ధరలుతగ్గడంతో పాటు ఆఫర్లు ఉండడంతో ప్రజలు ఆయావస్తువులను ఇళ్లకు తెచ్చుకుంటున్నారు. ఎలక్ట్రానిక్‌వస్తువులైన ఫ్రిడ్జి, వాషింగ్ మిషన్, ఏసీ, ఇతరవస్తువుల ధరలు కూడా తగ్గడంతో ప్రజలు పండుగపూట కొత్తవి కొనుగోలు చేస్తున్నారు.

షాపింగ్ మాల్స్ లో..

పండుగ సందర్భంగా షాపింగ్ మాల్స్ కిటకిటలాడుతున్నాయి.. దీంతో సిద్దిపేట జిల్లా కేంద్రం లో భారీగా రద్దీ నెలకొంది. మరోవైపు నేడు దసరా కావడంతో ప్రజలు పూలు, గుమ్మడికాయలు కొనుగోలు చేస్తున్నారు.దీంతో పూల ధరలు భారీగా పెరిగాయి.కామారెడ్డిలో కొనుగోలు దారులతో కిటకిటలాడుతున్న ఎలక్ట్రానిక్ షోరూం

# మహాత్మా గాంధీ గ్రామీణ జాతీయ ఉపాధి హామీ చట్టం

## పేదరిక నిర్మూలనలో అరుదైన పథకం

### అక్టోబర్ 2 గాంధీ జయంతి సందర్భంగా.

**ఎడిట్ పేజీ, ఫైల్ నెంబర్ 2: పేదరికం అనేది ఒక సాంఘిక ఆర్థిక లక్షణం. సమాజంలో ఒక వర్గం వారి కనీస జీవన అవసరాలైన ఆహారం గృహవసతి వస్త్రం పొందలేని పరిస్థితిని పేదరికం అంటారు . సమాజంలో గణనీయమైన అనుపాతం ప్రజల కనీస అవసరాలు పొందలేక ప్రాణాలను నిలుపుకోవడానికి అవసరమైన వాటిని మాత్రమే పొందగలిగిన స్థితిలో ఉన్నప్పుడు ఆ సమాజం యావత్తు పేదరికంలో కూరుకుపోయింది అని చెప్పవచ్చు. భారతదేశంలో ఈ రకమైన పేదరికం తరతరాలుగా ఉండడం చూస్తున్నాం పేదరికం ఒక సాంఘిక ఆర్థిక సమస్య అనేక స్థానిక ఆర్థిక రాజకీయ వ్యవస్థాపన కారణాలు ఉన్నాయి. పేదరిక ప్రభావం ఒక విషం లాంటిది. ఉదాహరణకు నిరుద్యోగం వల్ల పేదరికం పేదరికం వల్ల నిరుద్యోగం సంభవిస్తుంది. అందువల్ల ఏది కారణం ఏది ఫలితమో ఖచ్చితంగా చెప్పడం కష్టం అయినప్పటికీ పేదరికం కి దారి తీసే రకరకాల కారణాలను మనం విశ్లేషించవచ్చు.**



పేదరికానికి కారణాలు.1. జనాభా పెరుగుదల 2. వ్యవసాయ రంగంలో అల్ప ఉత్పాదకత.3. నిరుద్యోగత.4. వనరుల అల్ప వినియోగం.5. అల్ప ఆర్థిక అభివృద్ధి రేటు.6. ఆర్థిక అసమానతలు.7. ఇన్ఫ్లేషన్.8. సరిపడని అభివృద్ధి వ్యూహం. ప్రస్తుతం పేదరిక నిర్మూలనలో ముఖ్యపాత్రను వహిస్తున్న మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ చట్టం గురించి తెలుసుకుందాం.

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం (ఎంజిఎన్ఆర్ఇజిఏ): భారతదేశ ప్రభుత్వానికి అత్యంత ఖ్యాతి ఇచ్చిన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం గ్రామీణ ప్రాంతంలోని నైపుణ్యం లేని శ్రమను అందించడానికి ముందుకు వచ్చే పెద్దలకు ఒక సంవత్సరంలో కనీసం వందరోజుల వేతన ఉపాధిని కల్పించడం ద్వారా గ్రామీణ ప్రాంత గృహస్థులకు జీవన భద్రత మెరుగుపరచడానికి ఈ చట్టం ఉద్దేశించడం అయింది. ఇందులో స్త్రీలకు 1/3వ వంతుగా వాటా ఉంటుంది.షెడ్యూల్ కులాలు షెడ్యూల్ తెగలకు తగినంత ప్రాతినిధ్యం ఇందులో ఉంటుంది. 2006 సంవత్సరంలో ఫిబ్రవరి 2వ తేదీన 200 జిల్లాలతో ప్రారంభమైన ఈ పథకం 2007బి 2008లో మరో 130 జిల్లాలకు ఆ తర్వాత దేశంలోని అన్ని జిల్లాలకు విస్తరించింది. రోజుకు 100 రూపాయల వేతనం చెల్లించడానికి ఈ పథకంలో వీలుంటుంది కానీ ఇటీవల నిపుణుల కమిటీ సిఫారసుల మేరకు వేతన వినియోగదారుని ధర సూచితో ముడిపెట్టి ధరల పెరుగుదలకు ఈ మేరకు వేతనాలు సవరించడం జరిగింది. 2006బి 2007 సంవత్సరంలో 65 గా ఉన్న వేతనం క్రమంగా ధరల పెరుగుదలకు అనుగుణంగా 2011బి 2012 ఆర్థిక సంవత్సరంలో 115 రూపాయలకు చేరుకుంది. కేంద్ర ప్రభుత్వం 2012బి 2013 ఆర్థిక సంవత్సరంలో 33 వేల కోట్లను కేటాయించింది. ఇదివరకే రాష్ట్ర ప్రభుత్వాల వద్ద మిగిలి ఉన్న పనులు కలిసి 2012బి 2013 ఆర్థిక సంవత్సరంలో రాష్ట్రాల ఆధీనంలో 41788 కోట్లు అందుబాటులో ఉన్నాయి. ఎందుకు 2013 నుండి 283 కోట్లను ఉపాధి హామీ కోసం రాష్ట్ర ప్రభుత్వాలు ఖర్చుపెట్టాయి. ఈ పథక ద్వారా సుమారు 4.39 గృహస్తులు లబ్ధి పొంది 156 కోట్లు పని దినాలకు ఉపాధి అవకాశం కల్పించడం జరిగింది. ఇందులో 82 కోట్ల పని దినాలకు స్త్రీలు వినియోగించుకోగా మిగిలిన వాటిని పురుషులు వినియోగించుకున్నారు. అలాగే మొత్తం 12 నెలల్లో 36 కోట్ల పని దినాలను షెడ్యూల్ కులాలు 24 కోట్ల పని దినాలను షెడ్యూల్ తెగలపు చెందినవారు వినియోగించుకున్నారు . పేదరిక నిర్మూలన పథకాలు సఫలీకృతం కావాలంటే నిజమైన లబ్ధిదారులను గుర్తించడం ఎంతైనా అవసరం. పేదరికకు దిగువనం ఉండే ప్రజలను గుర్తించడానికి చేపట్టవలసిన ఘనలను మార్గదర్శక సూత్రాలను రూపొందించడానికి డాక్టర్ ఎన్సి సక్సేన అధ్యక్షతన ఒక నిపుణుల కమిటీని భారత ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఈ కమిటీ సిఫార్సుల మేరకు దేశంలో ఆర్థిక కుల సాంఘిక గణన చేపట్టడం జరిగింది. జూన్ 2011లో ప్రారంభమైన ఈ గణన డిసెంబర్ 2012 పూర్తి చేశారు. ఈ నేపథ్యంలో భారత ప్రభుత్వం ఆచార్య అభిజిత్ సేన్ అధ్యక్షతన ఒక నిపుణుల బృందాన్ని ఏర్పాటు చేసి సాంఘిక ఆర్థిక కుల సర్వే దత్తాంశాన్ని పరిశీలించి అభివృద్ధి పథకాలకు అర్హులైన వర్గాలను ఎంపిక చేయడానికి ఒక పద్ధతిని సూచించింది. అదే సమయంలో డాక్టర్ రంగరాజన్ అధ్యక్షతన ఒక నిపుణుల బృందాన్ని ఏర్పాటు చేసి పేదరికం కొలమానానికి ఒక పద్ధతిని సూచించింది. పేదరికం నిర్మూలనకు ప్రభుత్వం అనుసరించే వర్గాల పద్ధతి స్వల్పకాలిక చర్యలు గాని స్వయం సహాయక బృందాలు వ్యూహం మధ్యకాల చర్యలుగాను భావించవచ్చు. కానీ దీర్ఘకాలంలో పేదరిక సమస్య సంపూర్ణంగా పరిష్కరించడానికి దీర్ఘకాలిక చర్యలను భారత ప్రభుత్వం చేపట్టవలసి ఉంటుంది. భూ సంస్కరణలు గ్రామీణ పారిశ్రామికీకరణ నిరక్షరాస్యత నిర్మూలన జనాభా పెరుగుదల నియంత్రణ జీడిపి పెరుగుదల లక్ష్యంగా కాకుండా పేదరిక నిర్మూలన లక్ష్యంగా పెట్టుకొని వృద్ధి సాధించవచ్చు. వ్యవసాయ అభివృద్ధికి ప్రేరణ కల్పించడం ఇతర రంగంలో ఉత్పాదన పెంచడం ఉపాధి నాణ్యతల పెంపొందించడం ప్రక్రియలో పేదవారి వాటా పెంచడం పేదవారికి విద్య ఆరోగ్యం నైపుణ్యం అందించడం ద్వారా పేదరిక నిర్మూలన సాధించవచ్చు. అప్పుడే భారత ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్ట దీర్ఘకాలిక చర్యల వల్ల భారతదేశంలోని గ్రామీణ పేదరికాన్ని రూపుమాపవచ్చు.